# ఆత్మ విషయమై దీనులైనవారు

## Poor in Spirit

*"ఆత్మవిషయమై దీనులైనవారు ధన్యులు; పరలోకరాజ్యము వారిది." మత్తయి 5:3.*

## పాఠం

ఉపోద్ఘాతంలో ఒక సంతోషకరమైన వ్యక్తి యొక్క వైఖరులను గూర్చి మనకు పరిచయం చేయబడింది. ఇప్పుడు మనం ఒక్కొక్క ఉద్రేక వైఖరిని ప్రత్యేకంగా అభ్యాసం చేద్దాం. అవి ఎలా వృద్ధి చెందాయో మనం గ్రహించటానికి ఇది సహకరిస్తుంది. ఒక్కొక్క ఉద్రేకానికి యేసు ఆశీర్వాదాన్ని ఎలా చేర్చాడో చూద్దాం. క్రైస్తవుల కొరకు ఇది ప్రస్తుత వాస్తవికతయై వుంది. చివరిగా, శ్రమలను ఎదుర్కో వటంలో ఈ రెండు తత్వాలు మనకు సంతోషకరమైన జీవితాన్ని ఎలా ఇస్తాయో మనం అర్థం చేసుకోవాలి.

మొదటిది, "ఆత్మవిషయమై దీనులైనవారు ధన్యులు; పరలోకరాజ్యము వారిది." యేసు యొక్క బోధలు కొన్ని మాటలలో వర్ణించబడ్డాయి; ప్రతిఫలంగా, ప్రతి పదాన్ని మనం నిర్వచించాల్సిన అవసరత ఉంది. "ధన్యులు" (ఆశీర్వదింపబడినవారు) అను పదం సాధారణంగా మన అనుదిన భాషలో "సంతోషం" అనే పదంతో భర్తీ చేయ బడుతుంది. యేసు బోధించిన సందర్భంలో, "ధన్యులు" మరియు "సంతోషం"గా ఉండేవారు అనేవి పర్యాయ పదాలు.

"దీనత్వము" అనేది సంబంధార్థం (మరో పదంతో సంబంధమున్న లేదా కలిపి వాడవలసిన పదం)గల పదం; కాబట్టి, ఈ పదం యొక్క అభ్యాసం కోసం సరియైన సందర్భాన్ని చూపించుటకు రెండు విభిన్నమైన పదాలు తప్పక పరిగణించబడాలి. దీనత్వము (poor)కు వ్యతిరేక పదం భాగ్యము (rich). విశ్వాసమందు భాగ్యవంతు లను ఆత్మ విషయమై దీనులునైయున్న క్రైస్తవులను దేవుడు మెచ్చుకుంటాడు (యాకోబు 2:5). కొంతమంది అడగవచ్చు, ఎంత భాగ్యము లేదా ఎంత దీనత్వము ఉండాలి? ఒక వ్యక్తి యొక్క ఉద్రేకాలను గూర్చి యేసు మాట్లాడుచున్నాడు.

"గాలి" (wind) అనే అర్థమిచ్చే గ్రీకు పదం నుండి "ఆత్మ" (spirit) అనే పదం వచ్చింది. ఇది కనిపించని విషయం. సాధారణంగా భౌతికమైన దానికి వ్యతిరేకంగా ఉన్న దానిని వివరించటానికి "ఆత్మ" అనే పదం వాడబడింది. అయిననూ, ప్రస్తుత పరిస్థితి కంటే భవిష్యత్తును గూర్చిన మరింత చక్కటి దర్శనాన్ని కలిగియున్న వ్యక్తిని వివరించే నిమిత్తం "ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు" అనే మాటను యేసు వాడెను. ఇది ప్రస్తుత హోదాను మెరుగుపరచు కోవటాన్ని గూర్చిన ఉద్రేక వైఖరి. ఇది ఒక వ్యక్తి తను కోరుకున్న రీతిలో తన ప్రస్తుత పరిస్థితిని చూసే సందర్భానికి సంబంధించింది. తమ్మును తాము వృద్ధి చేసుకోవాలని ఆశిస్తున్నారు. ప్రారంభంలో ఉన్న సంగతుల కంటే మంచి ముగింపు యొక్క దృష్టిని వారు కలిగియున్నారు.

మన వాడుక భాషలో ఈ ఉద్రేక వైఖరిని గూర్చి మనం తిరిగి చెప్పడానికి ప్రయత్నం చేద్దాం. మానసిక ఆరోగ్యవంతులుగా కనబడటానికి, మన స్వంత సామర్థ్యాలను అసంపూర్ణమైనవిగా చూడాల్సిన అవసరత మనకు ఉంది. మన ఆత్మీయ వ్యక్తిని పరిశీలించుకుని "దీనులు"మని ఒప్పుకొనుటకు ఇష్టపడాలి. మనలో భౌతిక భాగం కానిది అంతరంగ పురుషుడు. ఇది మన వ్యక్తిత్వం మరియు గుణంతో కూడికొనియుండు భాగం; అంటే మన భౌతిక మరణమందు అంతరంగ పురుషుని యొక్క భాగాలు ఉనికిలో ఉండక మానవు. దేవుని రాజ్యపు వెలుగులో మన "స్వభావం" యొక్క కొన్ని భాగాలు మార్చబడాలని, సరిచేయబడాలని మరియు విడిచి పెట్టబడాలని క్రైస్తవులు గ్రహిస్తారు.

"దీనత్వము" అనేది సంబంధార్థం గల పదమైయుండగా, "ఆత్మ విషయమై దీనత్వం" కలిగియుండే వైఖరితో కూడిన నా వ్యక్తిత్వాన్ని కొంతమంది ఇతర వ్యక్తులతో పోల్చినట్లయితే ఆరోగ్యంలో తక్కువగా ఉండవచ్చు. "పరిపూర్ణమైన" కొలమానంగా యేసుక్రీస్తును మాత్రమే మనం పరిగణించాల్సిన అవసరత ఉంది. ఖచ్చితంగా, యేసుక్రీస్తుకు సంబంధించి మన "స్వభావం", "ఆత్మ విషయమై దీనత్వము"ను కలిగి యుండాలనే వాస్తవాన్ని క్రైస్తవులు అంగీకరిస్తారు. "నేను ఆయనవలె ఉండాలని కోరుతున్నాను" అనే ఆత్మను మనం కలిగియున్నాం. "ఆత్మ విషయమై దీనులు"గా ఉండు వైఖరిని మన సంబంధాలలో కేవలం ప్రజలందరి పట్ల కలిగియుండాలా లేదా ఆయన ఒక్కడి పట్ల కలిగియుండాలా? యేసు యొక్క ఉద్దేశం ఏమిటి? మరొక ప్రశ్న; "ఆత్మ విషయమై భాగ్యవంతులు"గా ఉండు వైఖరిని కలిగి ఒక వ్యక్తి సంతోషంగా ఉండగలిగే సమయం గాని స్థలం గాని ఉందా? కొండ మీద ప్రసంగంగా తెలుపబడిన ఈ ప్రసంగంలో యేసు చేత బోధింపబడిన అన్ని వైఖరులను మనం పరిగణించిన తర్వాత బహుశా లేదు అనే జవాబు వస్తుంది.

"ఆత్మ విషయమై దీనులు" - దీనిని యేసు ఒక ఉద్రేకంగా సంబోధించాడు. ఇది ప్రజలు వారి స్వాభావిక అవసరతలను తీర్చుకునే నిమిత్తం వారి ప్రయత్నంలో వారెదుర్కొను పరిస్థితికి వారు ప్రతిస్పందించేటప్పుడు ప్రజలు వృద్ధి చేసుకొనేది లేదా వృద్ధి చేసుకోనిదై వుంది. ఈ ఉద్రేకాలు సంతోషంగానో లేదా సంతోషం లేనివిగానో వృద్ధి చెందుతాయి. మన వ్యక్తిత్వాన్ని నిర్మించగల వైఖరిగా అవి మారి పోతాయి. కాబట్టి, "ఆత్మ విషయమై దీనత్వ"మనే వైఖరిని నేర్చుకున్న ప్రజలు ఈ దృష్టిని దేవుని పట్ల, మానవాళి పట్ల మరియు విశ్వం పట్ల కలిగియుంటారు. దీనికి వ్యతిరేక వైఖరి "నాకంతా తెలుసు" అనే వైఖరి. మనమందరం ఏదో ఒక సమయంలో అలా చెప్పియుండవచ్చు. ఇది సంతృప్తికరమైన చర్య కాదు.

ఆధారపూరితమైన వైఖరులలో ఒక వైఖరి విశ్వాసం. దీనిలో నుండే ఇతర ఆరోగ్యకరమైన వైఖరులు వృద్ధి అవుతాయని గతంలో చెప్పబడింది. యేసు యొక్క బోధలు సరియైనవా కావా? అని మనం ఎలా తెలుసుకోగలం. పరలోకం లేదా నరకం విషయంలో మనం వేచియుండి చూస్తాం, కాని సంతోషం విషయంలో ఇప్పుడే మనం దానిని తెలుసుకోగలం. "నా బోధలను ప్రయత్నించి అవి పని చేస్తాయో లేదో చూడండి" అని యేసు చెప్పటం నీవు వినలేవా? సంతోషానికి సంబంధించి మనం దానిని పొందాలంటే సాధకం చేయబడే విశ్వాసాన్ని మనం తప్పక కలిగి యుండాలి.

"ఆత్మ విషయమై దీనత్వము" అనే వైఖరితో మనస్సు పరిశోధన చేద్దాం. ఒక వ్యక్తికి సంతోష ఫలితాన్ని ఇచ్చిన పరిస్థితిని మనం సమీక్షిద్దాం. ఉదాహరణకు ఒక క్రైస్తవుడు తన వ్యక్తిత్వం మరియు గుణం కంటె తనకు తెలిసిన వ్యక్తి ఇంకా చాలా పటిష్టమైన వ్యక్తిత్వాన్ని మరియు మంచి గుణాన్ని కలిగియున్నాడని భావించినప్పుడు, అతడు విచారంతో నిరుత్సాహం చెందుతాడు. ఇది అతనిలో ఆత్మ న్యూనతా భావాన్ని కలిగిస్తుంది. ఇది ఖచ్చితంగా సంతోషానికి నడిపించదు. ఈ ఇతర వ్యక్తిలో వారు చూసిన దానిని మెచ్చుకోగలరు, బహుశ మెచ్చుకుంటారు. ఇది వారికి ఒక దర్శనాన్ని ఇస్తుంది. అందుచేత వారు వృద్ధి పొందుతారు. వారు ఆ విధంగా మారుటకు ఒక అవకాశాన్ని కలిగియుంటారు గనుక వారు చేస్తారు. వారు ఒప్పుకున్నా, లేకపోయినా లోపల నుండి ఒక ఉద్రేకం పుడుతుంది. "ఆత్మ విషయమై దీనత్వము" అనే మూలాన్ని తీసుకొనుటకై వారు ఎంచుకుంటే, యేసుక్రీస్తు ప్రకారం సంతోషం అనేది ఫలితంగా వస్తుంది. ఆయన జీవిత సూత్రాలలో విశ్వాసంతో కూడిన సాధకం చేయాలని యేసు మనల్ని ఆహ్వానిస్తున్నాడు. ఇది క్రొత్త నిబంధనలో ఉన్న జీవ నియమాలలో ఒకటిగా ఉంది.

జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరటానికి ఒక దర్శనాన్ని కలిగియుండటం మనకెంతో ప్రాముఖ్యమని మనం గుర్తిస్తాము. అవి తప్పక సాధించగల దర్శనాలై వుండాలి. ఒక పటిష్టమైన సంతోషం గల వ్యక్తి యొక్క ఆరోగ్యకరమైన ఉద్రేక వైఖరులను తెలుసుకోవడానికి యేసు యొక్క వ్యక్తిత్వాన్ని మనం అభ్యసించాలి. తప్పుడు దర్శనంతో మనల్ని మనం తిరిగి కనుగొనుటకు ప్రయత్నం చేయరాదు. యేసు బయల్పరచిన సత్యమునందు క్రైస్తవులు విశ్వాసాన్ని కలిగియున్నారు (యోహాను 1:17). మన వ్యక్తిత్వం యేసుక్రీస్తు వలె మార్చబడుటకై దేవుని క్రొత్త నిబంధన నెరవేర్చబడుతూ ఉందని మనం తప్పక నమ్మాలి.

ఇప్పుడు "ఆత్మ విషయమై దీనత్వము" అనే వైఖరి యొక్క పద నిర్వచనాన్ని చూద్దాం. "ఆత్మ విషయమై దీనత్వము" అనే వైఖరిని మనం కలిగియున్నట్లయితే మనం కలిసే ప్రతి వ్యక్తిలో ఒక దర్శనాన్ని చూస్తాం. మరొక మాటలో, మనల్ని మనం కనుగొను ప్రతి వ్యక్తి నుండి, ప్రతి పరిస్థితి నుండి మనం నేర్చుకోవడానికి ప్రయత్నిస్తాం. "ఆత్మ విషయమై దీనత్వము" అనేది నేర్చుకునేవాని యొక్క ఆత్మ. నేర్చుకునే వ్యక్తికి చాలామంది స్నేహితులుంటారు ఎందుకంటే ప్రతి ఒక్కరూ వారు అర్థం చేసుకున్న విషయాలను తిరిగి ఇతరులకు బోధించాలని ఆశ పడతారు. ప్రజలు సామాజిక వ్యక్తులైయుండగా, మన తోటి వారితో మనమెదుర్కొను సందర్భాల యొక్క ఫలితమే సంతోషం.

"ఆత్మ విషయమై దీనత్వము" అనే వైఖరి సాధించుట కొరకైన కోరిక నెరవేర్చ బడుటకు సహాయం చేస్తుంది. మన కోరికలు, అవసరతలు మరియు అక్కరలు నెరవేర్చుటాన్ని బట్టి కలిగే ఫలితమే సంతోషం. మన స్వాభావిక కోరికలను తీర్చటానికి దేవుడు మనకు సహాయం చేయాలని కోరుతున్నాడు. ఆయన ఈ అవసరతలను మనుష్యులందరిలో సృష్టించాడు. మరియు అవి ఎలా తీర్చబడగలవో కూడా ఆ మార్గాన్ని ఆయనే అనుగ్రహించాడు. మనమెప్పుడైతే దేవుడు మన జీవితాలను ఏలాలని ఇష్టపడతామో అప్పుడు మనం సంతృప్తిని, నెరవేర్పును కలిగియుంటాం.

ఇప్పుడు మత్తయి 5:3లో ఉన్న మరికొన్ని పదాలను పరిగణిద్దాం. "ఆత్మ విషయమై దీనత్వము" కలిగియుంటే బహుమానం -పరలోకరాజ్యము. రాజ్యము ఒక నియమాన్ని కలిగి యుంటుంది. ఇది భూమికి విభిన్నంగా పరలోకము నుండి వచ్చే నియమం. మరొక మాటలో, "ఆత్మ విషయమై దీనులైనవారు" వారి జీవితాలలో పరలోక శక్తి ఏలుబడిని కలిగియున్నారు. "ఆత్మ విషయమై దీనులైనవారు" ఒక పరలోక వ్యక్తి యొక్క దర్శనాన్ని గ్రహించగలుగుతారు. యేసుక్రీస్తు వ్యక్తిత్వమైన ఈ దర్శనానికి అనుగుణంగా అతడు తన వ్యక్తిత్వాన్ని వృద్ధి చేసుకుంటాడు.

యేసుక్రీస్తు యొక్క వ్యక్తిత్వంలోనికి మన "స్వభావముల"ను ఎంతగా అమర్చుకుంటామో, అంతగా మన జీవితాలలో పరలోక శక్తి ఏలుతుంది. మనది పరలోక రాజ్యము. ఇలా కాకుండా మరొక ప్రక్క మనం చెప్పాలంటే ఈ లోక శక్తి మన జీవితాలలో ఏలుతుంది. ఇది ఏ మాత్రం మంచిది కాదు. ఇది ఆందోళనకు నడిపిస్తుంది.

విశ్వం యొక్క నియమాలను మనం అభ్యసించేలా "ఆత్మ విషయమై దీనత్వము" అనే వైఖరి సహాయం చేస్తుంది. ఒక సైన్సు విద్యార్థి "నాకంతా తెలుసు" అనే వైఖరితో ప్రకృతిని గనుక అతడు చూస్తే ఏమవుతుందో ఊహించగలరా? తన స్వంత పరిశోధనాశాలలో తనను తాను నాశనం చేసుకుంటాడు. వారి స్వంత గుణంలో "ఆత్మ విషయమై దీనత్వము" అనే వైఖరిని కలిగియుండు విషయంలో విఫలమవ్వటం వలన చాలా మంది వారి సంతోషాన్ని నాశనం చేసుకున్నారు. దీనిని గూర్చి అపొస్తలుడైన పౌలు చక్కగా చెప్పాడు, "వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు క్రీస్తుయేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురియొద్దకే పరుగెత్తుచున్నాను." ఫిలిప్పీ. 3:13,14.

## చర్చ కోసం ప్రశ్నలు

1. ఈ క్రింద ఉన్న పదాలను నిర్వచించండి :
   మన వాక్య భాగంలో యేసుక్రీస్తు ఉపయోగించిన పదాలు -ధన్యులు, దీనులైనవారు మరియు ఆత్మ.
2. క్రైస్తవులు వ్యక్తిత్వం యొక్క ఆరోగ్యాన్ని కొలవడానికి పరిపూర్ణమైన వ్యక్తి ఎవరు?
3. నేడు మన జీవితాలలో యేసు యొక్క బోధలు సంతోషాన్ని తెస్తాయా లేదా అనేది మనకెట్లా తెలుస్తుంది?
4. ఆత్మ విషయమై దీనత్వము కలిగియుండటం అనేది మనల్ని మనం వృద్ధి చేసుకునే దర్శనాన్ని ఎలా అనుగ్రహిస్తుంది?
5. ఒక ఉద్రేకాన్ని తయారుచేసే పరిస్థితిని వివరించండి?
6. సరియైన దర్శనాన్ని కలిగియుండాల్సిన ప్రాముఖ్యత ఏమిటి?
7. ఆత్మ విషయమై దీనత్వము కలిగియున్నప్పుడు ఒక వ్యక్తి అనేకమంది స్నేహితులను ఎలా సంపాదించుకుంటాడో వివరించండి?
8. ఆత్మ విషయమై దీనత్వం కలిగియుండటం ఏ స్వాభావికమైన కోరికలు నెరవేర్చబడటానికి సహాయం చేస్తుంది?
9. ఆత్మ విషయమై దీనులుగా మనం ఉన్నప్పుడు క్రైస్తవులుగా మనం పొందే ప్రస్తుత బహుమానం మరియు నిత్య బహుమానం ఏమిటి?
10. ఆత్మ విషయమై దీనత్వము అనే దానికి వ్యతిరేకంగా ఉన్న వైఖరి ఏమిటి?